క్లుప్తంగా

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే



కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

కేశంపేట: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. మండల పరిధిలోని ఎక్లాస్‌ఖాన్‌పేట గ్రామంలోని ఎమ్మెల్యే గృహంలో అల్వాల, కొత్తపేట గ్రామాలకు చెందిన ప లువురు వివిధ పార్టీల నుంచి బీఆర్‌ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మా ట్లాడుతూ... రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలకు ప్రజలు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని తెలిపారు. సంక్షేమ పథకాల అమలు అ వినీతికి ఆస్కారం లేకుండా నేరుగా లబ్ధిదారులకు చేరుతున్నాయని చెప్పారు. కార్యక్రమంలో కొత్త పేట సర్పంచ్ నవీన్‌కుమార్, బీఆర్‌ఎస్ మండల అ ధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యు లు జమాల్‌ఖాన్, మల్లేష్‌యాదవ్, అల్వాల శ్రీను, సాజిద్, యాదగిరిరావు, నరేష్ యాదవ్, లక్ష్మయ్య, గణేష్‌గౌడ్ పాల్గొన్నారు.

నేడు సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

షాద్‌నగర్: సీఎం సహాయనిధి నుంచి మంజూరైన సుమారు రూ.75లక్షల విలువ గల చెక్కులను ఆదివారం ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నట్లు ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి సాయి తెలిపారు. పట్టణంలోని మండలపరిషత్ కార్యాలయం ఆవరణలో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉదయం 11గంటలకు చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి లబ్ధిదారులు, పార్టీ నాయకులు హాజరు కావాలని కోరారు.

కాశీ యాత్రకు బయలుదేరిన నాయకులు



యాత్రకు బయలుదేరిన బీజేపీ నాయకులు

మొయినాబాద్/చేవెళ్ల: చేవెళ్ల నియోజకవర్గం బీజేపీ నాయకులు శనివారం కాశీయాత్రకు బయలుదేరారు. 150 మంది నాయకులు సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌కు చేరుకోవడంతో వారికి కాషాయ కండువాలు కప్పి సన్మానించారు. కాశీ యాత్రకు వెళ్లినవారిలో నియోజకవర్గం నాయకులు వద్రీ తులసిరామ్ విజయ్‌కుమార్, ప్రభాకర్‌రెడ్డి, టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనివాస్,

85మంది విద్యార్థులు గైర్హాజరు

షాద్‌నగర్‌రూరల్: ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం విద్యార్థులకు శనివారం ఇంగ్లిష్ పరీక్ష నిర్వహించారు. షాద్‌నగర్‌లో ఏర్పాటు చేసిన ఏడు పరీక్షా కేంద్రాల్లో 2139 మంది విద్యార్థులకు గాను 2054 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 85 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 387 మంది విద్యార్థులకు గాను 373మంది, మొగిలిగిద్ద ప్రభుత్వ కళాశాలలో 183మంది విద్యార్థులకు గాను 179 మంది, ప్రతిభ కళాశాలలో 314 మందికి గాను 300మంది, విశ్వభారతీ కళాశాలలో 309 మందికి గాను 300 మంది, విజ్ఞాన్ కళాశాలలో 403మందికి గాను 390మంది, విజేత జూనియర్ కళాశాలలో 320 మందికి గాను 300మంది, శ్రీసాయి ఒకేషనల్ కళాశాలలో 223మందికి గాను 212 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు ఇంటర్ పరీక్షల కస్టోడియన్ అధికారులు శ్రీకాంత్, కిష్టప్పలు తెలిపారు.

యుగాది క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న వెంకట్‌రాంరెడ్డి

షాద్‌నగర్ రూరల్: పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో త్రైత సిద్దాంత ప్రబోధ సేవా సమితి, హిందూ జ్ఞానవేదిక షాద్‌నగర్ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం యుగాది తెలుగు క్యాలెండర్‌ను జెడ్పీటీసీ వెంకటరాంరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకట్‌రాంరెడ్డి మాట్లాడుతూ.. త్రైత సిద్దాంత యుగాది క్యాలెండర్‌లో భగవద్గీత వచనాలను జోడించి ప్రతి ఒక్కరికి అర్థమయ్యే విధంగా రూపొందించడం అభినందనీయమన్నారు. తెలుగు పండుగలు, తెలుగు నెలల విశిష్టతలను సారాంశములతో వివరిస్తూ పొందుపరచారని తెలిపారు. తెలుగు నెలలను అనుసరించుటకు తెలుగు తిథులతో ఆంగ్ల తేదీలను పొందుపరిచి తయారు చేయడం హర్షనీయమన్నారు. కార్యక్రమంలో మల్లేష్, రాఘవేందర్, నవీన్, మల్లేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

అంధకారంలో నర్సప్పగూడ

- రెండు రోజులుగా నిలిచిపోయిన విద్యుత్ సరఫరా
- తీవ్ర ఇబ్బందుల్లో గ్రామస్తులు, ఇంటర్ విద్యార్థులు
- పట్టించుకోని విద్యుత్ అధికారులు



చిమ్మచీకటిలో నర్సప్పగూడ గ్రామం

నందిగామ: మండల పరిధిలోని నర్సప్పగూడ రెండు రోజులుగా అంధకారంలో చిక్కుకుంది. అధికారులు పట్టించుకోకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. విద్యుత్ సరఫరా లేకపోవడంతో తాగునీటికి సైతం కటకట ఏర్పడింది. అంతే కాకుండా ఇంటర్ విద్యార్థులకు పరీక్షలు కొనసాగుతున్న సమయంలో విద్యుత్ లేకపోవడంతో వారి బాధలు వర్ణనాతీతంగా మారాయి.

చినుకు పడితే.. చీకట్లే..

నర్సప్పగూడ గ్రామ పరిసర ప్రాంతాల్లో చినుకు పడితే ఆ రాత్రి గ్రామంలో అంధకారం నెలకొంటుందని గ్రామస్తులు వాపోతున్నారు. సంబంధిత అధికారులకు ఈ విషయమై ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా ఎలాంటి ఫలితం లేదని గ్రామస్తులు మండిపడుతున్నారు. రాత్రి వేళల్లో విద్యుత్ లేకపోవడంతో దోమలు విలయతాండవం చేస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం మధ్యాహ్నం కురిసిన చిన్నపాటి వర్షానికి ఆ రోజు సాయంత్రం నుం చే విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని, మరుసటి రోజు మధ్యాహ్నం కొన్ని నిమిషాల మాత్రమే వచ్చిందని, తర్వాత విద్యుత్ లేదన్నారు. దీంతో రెండు రోజులుగా గ్రామంలో విద్యుత్ సరఫరా లేకపోయినా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు ఏం చేస్తున్నారని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.

పరిశ్రమలపై ఉన్న శ్రద్ధ.. గ్రామంపై లేదు..

పరిశ్రమల్లో విద్యుత్ సమస్య తలెత్తినట్లయితే క్షణల్లో వాలిపోయే అధికారులు.. రెండు రోజులుగా గ్రామం అంధకారంలో చిక్కుకున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని వారు మండిపడుతున్నారు. పారిశ్రామిక వేత్తలు ఇచ్చే ముడుపులకు అలవాటు పడి వారి సమస్యలను తక్షణమే పరిష్కరించి గ్రామ సమస్యలను పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపించారు.

ఇంటర్ విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు..

ప్రస్తుతం ఇంటర్ పరీక్షలు కొనసాగుతున్నాయి. విద్యుత్ లేకపోవడంతో విద్యార్థులు పరీక్షలకు ఏ విధంగా సన్నద్ధం అవుతారని సంబంధిత అధికారులపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి నెల విద్యుత్ బిల్లులు వసూళ్లు చేసే అధికారులు.. నాణ్యమైన విద్యుత్‌ను ఎందుకు సరఫరా చేయడం లేదని వారు ప్రశ్నిస్తున్నారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఫోన్‌లు చేస్తే కట్ చేస్తున్నారని గ్రామస్తులు వారి తీరుపై మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామంలోని విద్యుత్ సమస్యను పరిష్కరించాలన్నారు. లేకుంటే సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.

"తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాం..



గత రెండు రోజులుగా గ్రామంలో విద్యుత్ సరఫరా లేదు. దీంతో తాగునీటికి సైతం ఇబ్బందులు ఏర్పడ్డాయి. అలాగే, రాత్రి వెళల్లో దోమలు బెడద ఎక్కువైంది. గత కొంతకాలంగా గ్రామంలో ఇదే సమస్య తలెత్తుతున్నా ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి శాశ్వత పరిష్కారం చూపించాలన్నారు. – కొంగర లక్ష్మయ్య, గ్రామస్తుడు

చీకట్లో చదువుకునేదేలా..



ఇంటర్ పరీక్షలు కొనసాగుతున్నాయి. రాత్రి వేళల్లో చదువుకుందామంటే కరెంట్ ఉండడం లేదు..దీంతో తాము పరీక్షలకు ఏ విధంగా ప్రిపేర్ కావాలో అర్థం కావడం లేదు. విద్యుత్ అధికారుల పిల్లలు ఇంటర్ పరీక్షలు రాసే వారు ఇదే సమస్య ఎదుర్కొంటే వారికి తాము పడే కష్టాలు తెలుస్తాయి.

– విగ్నేష్, ఇంటర్ సెకండియర్

విద్యుత్ ఆగిపోయింది వాస్తవమే..



గ్రామంలో రెండు రోజులుగా విద్యుత్ సరఫరా నిలిచిపోయిన మాట వాస్తవమేనని విద్యుత్ శాఖ ఏఈ శ్రీధర్ అంగీకరించారు. సమస్య ఎక్కడా ఉందో గుర్తించే పనిలో మా సిబ్బంది ఉన్నారని అన్నారు. రెండు రోజులుగా విద్యుత్ లేక గ్రామస్తులు, ఇంటర్ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ప్రశ్నించగా మౌనం దాల్చడం కొసమెరుపు.

– శ్రీధర్,ఏఈ, విద్యుత్ శాఖ, నందిగామ మండలం

మంచినీటి సమస్య పరిష్కరించండి..!

- మొగిలిగిద్దలో 15 రోజుల నుంచి నీటి సరఫరా లేక విలవిల
- ఓవర్‌హెడ్ ట్యాంకులోకి దిగి వార్డు సభ్యుడి వినూత్న నిరసన



ట్యాంక్‌లోకి దిగి నిరసన వ్యక్తం చేస్తున్న రవికుమార్

షాద్‌నగర్: గత కొన్ని రోజులుగా గ్రామంలో మిషన్ భగీరథ మంచినీటి సరఫరా కావడం లేదని, అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేకపోవడంతో ఓ వార్డు సభ్యుడు మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంక్‌లోకి దిగి వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ ఘటన శనివారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని మొగిలిగిద్ద గ్రామంలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. మొగిలిగిద్ద గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్సీ, హరిజనవాడ, నాయిబ్రాహ్మణ, బీసీ కాలనీతో పాటు మరికొన్ని కాలనీలకు గత 15రోజులుగా మంచినీరు సరఫరా కావడం లేదు. ఈ విషయాన్ని గ్రామస్తులు, పాలకులు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదు. దీంతో శనివారం వార్డు సభ్యుడు తుపాకుల రవికుమార్ గ్రామంలోని మిషన్ భగీరథ ట్యాంకర్ ట్యాంక్‌లో దిగి వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. గత కొన్ని రోజులుగా మిషన్ భగీరథ పైప్‌ల నుంచి ట్యాంక్‌లోని నీరు సరిగ్గా పంపింగ్ కావడం లేదని, ఫలితం ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని వార్డు సభ్యుడు రవికుమార్ వాపోయారు. దీంతో వినూత్న నిరసన చేపట్టినట్లు తెలిపారు. వార్డు సభ్యుడు వినూత్న నిరసన విషయం సామాజిక మాధ్యమాల్లో చక్కర్ల కొట్టడంతో అధికారులు స్పందించి సమస్యను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపడుతామని తెలిపారు.

పేద మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ



కుట్టు మిషన్‌లు పంపిణీ చేస్తున్న అవినాశ్‌రెడ్డి, అనితారెడ్డి, ఎల్.రమణ, కాలె యాదయ్య

షాబాద్: కేటీఆర్ స్ఫూర్తితో గిఫ్ట్ ఏ స్మైల్ కింద 100 మంది నిరుపేద మహిళలకు కుట్టు మిషన్‌లు పంపిణీ చేసినట్లు జెడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని బొబ్బిలిగామ గ్రామంలో పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం జెడ్పీచైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి, ఎమ్మెల్సీ, బీఆర్‌ఎస్ జిల్లా పార్టీ ఇన్‌చార్జి ఎల్.రమణ, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యలతో కలిసి మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వంద మంది నిరుపేద మహిళలకు ఆర్థిక అభివృద్ధికి తన సొంత డబ్బులతో కుట్టు మిషన్లను అందజేశామన్నారు. ఆపదలో ఉన్న నిరుపేదలను, మహిళలను దివ్యాంగులను మంత్రి కేటీఆర్ స్ఫూర్తితో ఆదుకునేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఇందులో భాగంగా ఇప్పటివరకు దివ్యాంగులకు 30 లక్షలతో స్కూటీలను పంపిణీ చేశామన్నారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడి మృతి చెందిన బాధితలను ఆదుకున్నామని తెలిపారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు 30 లక్షలతో బెంచ్‌లను పంపిణీ చేశామని చెప్పారు. ప్రస్తుతం కుట్టుమిషన్‌లను నిరుపేద మహిళలకు అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు అర్చన, చంద్రశేఖర్, నాయకులు నర్సింహారెడ్డి, దేవేందర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి తదితరులున్నారు.

తల్లిదండ్రులు బాధ్యతతో మెలగాలి

మండల ఇన్‌చార్జి విద్యాధికారి మనోహర్



సమావేశంలో మాట్లాడుతున్న మనోహర్

కేశంపేట: ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు బాధ్యతతో మెలగాలని ఇన్‌చార్జి మండల విద్యాధికారి మనోహర్ అన్నారు. విద్యాశాఖ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, విద్యాకమిటీ, ఉపాధ్యాయులతో కలిసి తల్లిదండ్రుల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి విద్యాధికారి మనోహర్ మాట్లాడుతూ.. పాఠశాల అనంతరం ఇంటివద్ద విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పిల్లలను ప్రతి రోజు పాఠశాలకు పంపే విధంగా చూడాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యా లభిస్తుందని చెప్పారు. పాఠశాలల మరమ్మతులతో పాటు నూతన భవనాల నిర్మాణాలకు ప్రభుత్వం నిధులను మంజూరు తెలిపారు. తల్లిదండ్రులు బాధ్యతగా ఉంటేనే విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉంటుందని ఆయన వివరించారు. ఆయా గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయులు రసూల్, శ్రీనివాసరావు, జంగయ్య, ఉపాధ్యాయులు శ్రీనివాససాగర్ తదితరులు పాల్గొన్నారు.

మెప్పు కోసం పనులు చేసి అప్పుల పాలు

- గ్రామాల్లో తాగునీటి పైపులైన్ల లీకేజీ..
- పరిష్కారం కాని కరెంట్ సమస్యలు
- సర్వసభ్య సమావేశంలో సర్పంచ్‌ల ఆవేదన



సమావేశంలో అధికారులను మాట్లాడుతున్న ఎమ్మెల్యే

కొందుర్గు: అధికారుల మెప్పు కోసం అభివృద్ధి పనులు చేసి అప్పుల పాలవుతున్నామని పలు గ్రామాల సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలపై అధికారులకు వివరించిన ఫలితం లేదన్నారు. శనివారం జిల్లేడ్ చౌదరిగూడ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ యాదమ్మ అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. తమ గ్రామంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చెడిపోయి 5 రోజుల వుతున్నా పట్టించుకోవడం లేదని కాస్లాబాద్ సర్పంచ్ గోపాల్ వాపోయారు. ఎమ్మెల్యే స్పందిస్తూ 24 గంటల వ్యవధిలో ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు చేయించాలని ఆదికారులను ఆదేశించారు. పద్మారం ఎంపీటీసీ రాములు మాట్లాడుతూ.. రంజాతండాలో నీటి సౌకర్యం కల్పించాలని కోరారు. అలాగే ఎదిర సర్పంచ్ బాల్‌రాజ్, ఎంపీటీసీ సత్యప్రమోద్‌రావు మాట్లాడుతూ.. తమ గ్రామంలో పైపులైన్ లీకేజీ ఉన్నాయని పలుమార్లు ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇందుకు ఎమ్మెల్యే స్పందిస్తూ వెంటనే గ్రామాల్లో పైపులైన్ లీకేజీలు లేకుండా చూసుకోవాలన్నారు. క్రీడా ప్రాంగణం, అంగన్‌వాడీ కేంద్రాల వద్ద బాత్‌రూమ్‌లు నిర్మించి ఏడాది కావస్తున్నా బిల్లులు రావడం లేదని సర్పంచ్‌లు భూపాలచారి, బాబురావు వాపోయారు. తమ గ్రామంలో మండలంలోనే అత్యధికంగా ఉపాధి పనులు చేపడుతామని, రోజుకు 400కు పైగా కూలీలు పనులకు వెళ్లేవారని అయినా ఉపాధి నిధులు మంజూరు కాకపోవడం బాధాకరమని సర్పంచ్ భూపాలచారి ఆవేదన వ్యక్తం చేశారు.

రూ. 6 కోట్లకు పైనే పనులు చేస్తే.. రూ.15 లక్షలే చేశారనడం ఏమిటీ?

జిల్లేడ్ చౌదరిగూడ మండలంలోనే ఈ ఏడాది రూ.3 కోట్ల వరకు కూలీలు పనులు చేశారని, ఇక షాద్‌నగర్ నియోజకవర్గం మొత్తం రూ.6 కోట్లపైనే పనులు చేస్తే తప్పుడు నివేదిక చేసి తమకు అన్యాయం చేశారని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఉపాధిహామీ పీడీతో ఫోన్‌లో మాట్లాడారు. కేవలం రూ.15 లక్షలు చేసినట్లు నివేదిక తయారు చేయడం బాధాకరమన్నారు. ఈ విషయమై తగు విచారణ చేసి న్యాయం చేయాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే సభను ఉద్దేశించి మాట్లాడారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. సమావేశంలో జెడ్పీటీసీ బంగారు స్వరూప, వైస్ ఎంపీపీ ఆశ్రా బేగమ్, ఎంపీడీఓ మహేష్‌బాబు, ఎంపీటీసీలు సత్యనారాయణరెడ్డి, అమ్రమ్మ, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

టాలీవుడ్‌కు రాహుల్ సిప్లిగంజ్ గర్వకారణం



సంబురాలు నిర్వహిస్తున్న సంఘం నాయకులు

నాయీబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు రోమియో రమేష్

షాద్‌నగర్‌టౌన్: టాలీవుడ్‌కు గాయకుడు రాహుల్ సిప్లిగంజ్ గర్వకారణమని షాద్‌నగర్ నాయీబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు రోమియో రమేష్ అన్నారు. ఆర్ఆర్ఆర్ చిత్రంలోని నాటు నాటు పాట ఆస్కార్ అవార్డుకు రావడం పట్ల శనివారం ఆ సంఘం ఆధ్వర్యంలో షాద్‌నగర్ సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం వద్ద పటాసులు కాల్చారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ... ఆస్కార్ అవార్డు పొందిన చిత్ర బృందంలో రాహుల్ సిప్లిగంజ్ ఉండడం ఎంతో గర్వకారణమని అన్నారు. అంతర్జాతీయ వేదికపై తెలుగువారు సత్తా చాటడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కృష్ణ, వెంకటేష్, గిరిబాబు, శేఖర్, సురేష్, నరేష్, మధు, శ్రీకాంత్, వీరేష్, రఘు, బద్రీ, శేఖర్, శివ పాల్గొన్నారు.

వృద్ధుడిని కాపాడిన కానిస్టేబుల్



వృద్ధుడిని కాపాడిన కానిస్టేబుల్ శ్రీనివాస్

షాద్‌నగర్‌రూరల్: సకాలంలో స్పందించి ఓ ట్రాఫిక్ కానిస్టేబుల్ ఓ నిండి ప్రాణాన్ని కాపాడారు. ఈ ఘటన శనివారం ఉదయం షాద్‌నగర్ పట్టణంలో చోటు చేసుకుంది. షాద్‌నగర్‌కు చెందిన ఓ వృద్ధుడు తన ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా చౌరస్తాలో రెడ్ సిగ్నల్ పడిందని ఆపాడు. తర్వాత సిగ్నల్ పడడంతో ఆ వృద్ధుడు లారీ ముందు నుంచి వెళ్తున్నాడు. ఈ క్రమంలో లారీ తాకి అదుపుతప్పి లారీ కింద పడిపోయాడు. అక్కడే ఉన్న కానిస్టేబుల్ వెంటనే అక్కడి చేరుకొని లారీ నిలిపివేశాడు. స్థానికుల సహాయంతో వెంటనే వృద్ధుడిని పక్కకు లాగేశాడు. వృద్ధుడికి స్వల్ప గాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించారు. కానిస్టేబుల్ లారీని ఆపకపోతే వృద్ధుడిపై నుంచి వెళ్లి ప్రాణాలు కోల్పోయేవాడని స్థానికులు తెలిపారు. సకాలంలో స్పందించి వృద్ధుడిని కాపాడిన కానిస్టేబుల్ శ్రీనివాస్‌ను స్థానికులు అభినందించారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



నందిగామ: సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న సెర్ప్ సిబ్బంది తదితరులు



కేశంపేట: కేసీఆర్ చిత్రపటానకి పాలాభిషేకం చేస్తున్న ఉద్యోగులు

నందిగామ: సెర్ప్ సిబ్బందికి ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పేస్కేల్ ఇచ్చేందుకు జీఓ నెం.11ను విడుదల చేయడంపై ఏపీఎం యాదగిరి ఆధ్వర్యంలో పలువురు సీసీలు, సెర్ప్ సిబ్బంది మండల కేంద్రమైన నందిగామలో శనివారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఏపీఎం యాదగిరి మాట్లాడుతూ.. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న సెర్ప్ సిబ్బందికి ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పేస్కేలు ప్రకటించడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో సీసీలు అరుణ, అనురాధ, యాదయ్య, రజిని, పాల్గొన్నారు.

కేసీఆర్‌కు పాలాభిషేకం

కేశంపేట: మండల కేంద్రంలో సెర్ప్ ఉద్యోగులు సీఎం కేసీఆర్‌కు పాలాభిషేకం చేశారు. ఎన్నో ఏళ్లుగా ఉద్యమాలు చేస్తున్న తమను ఉద్యోగులుగా గుర్తించిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు వారు ధన్యావాదాలు తెలిపారు. కేసీఆర్‌కు పాలాభిషేకం చేసిన వారిలో ఏపీఎం భగవంతు, సీసీలు యాదయ్య, నర్సింహ, రాంచంద్రయ్య, మల్లేష్, తిరుపతమ్మ, అకౌంటెంట్ కవిత తదితరులు ఉన్నారు.

ఐసీడీఎస్ పనితీరుపై ఆగ్రహం

- ఎంపీపీ ఎల్గనమోని రవీందర్ యాదవ్
- సర్వసభ్య సమావేశంలో సర్పంచులు, ఎంపీటీసీలు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

కేశంపేట: అర్హులైన ప్రతి ఒక్కరికీ త్వరలోనే ప్రభుత్వం ఇళ్లను మంజూరు చేస్తుందని ఎంపీపీ ఎల్గనమోని రవీందర్ యాదవ్ అన్నారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం ఎంపీపీ రవీందర్ యాదవ్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలతో పాటు వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు. మండలంలో లైసెన్స్‌లు లేకుండా ఫర్టిలైజర్ షాపులను నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సంతాపూర్ సర్పంచ్ అంజయ్య కోరారు. అలాగే కొనాయపల్లి గ్రామానికి చెందిన రైతుకు నాసిరకం మందులను ఇవ్వడం వల్ల అతడు తాను సాగుచేసిన పంటను నష్టపోయాడని సర్పంచ్ అంజయ్య వ్యవసాయ అధికారుల దృష్టికి తెచ్చాడు. ఇన్సూరెన్స్ మంజూరైన రైతుల లిస్టును ఇవ్వాలని అల్వాల ఎంపీటీసీ సురేష్‌రెడ్డి వ్యవసాయ అధికారులను కోరా రు. గ్రామాల్లో కుక్కల బెడద అధికంగా ఉందని పలు గ్రామాల సర్పంచులు సభదృష్టికి తీసుకువచ్చారు. గ్రామాల్లో మండలంలో ఐసీడీఎస్ పనితీరు బాగా లేదని గతంలో సూపర్‌వైజర్‌గా పనిచేసిన విజయలక్ష్మిని నియమించాలని సర్పంచులు కోరా రు. గత సమావేశాల్లో కూడా ఇదే అంశం చర్చకు వచ్చినట్లు పలువురు తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో సిబ్బంది ప్రజల వ్యక్తిగత సమాచారాన్ని బయటికి ఇస్తున్నారని పలువురు సభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చారు. కేశంపేట గ్రామంలోని పోస్టుమెన్ పింఛన్ లబ్ధిదారుల నుంచి వేలిముద్రలను తీసుకొని మూడు రోజుల తర్వాత నగదును ఇస్తున్నట్లు గ్రామ సర్పంచ్ వెంకట్‌రెడ్డి అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. మండలానికి 3000ల ఇళ్లు మంజూరు అయ్యాయని ఆయన తెలిపారు. గ్రామాల్లో రియల్ ఎస్టేట్‌ను ప్రొత్సాహించవద్దని ఆయన సూచించారు.

అభివృద్ధిని ప్రజలకు వివరించాలి

ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం, అభివృద్ధిని క్షేత్రసాయిలో ప్రజలకు వివరించాలని స్త్రీశిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ జిల్లా చైర్‌పర్సన్ విశాల అన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ అజీంఅలీ, ఇన్‌చార్జి ఎంపీడీఓ రవిచంద్రకుమార్‌రెడ్డి, పంచాయతీ రాజ్ డీఈఈ శ్రీరాములు, వైస్ ఎంపీపీ అనురాధ, ఐసీడీఎస్ సీడీపీఓ నాగమణి, ఏఈలు భూపాల్, ఈశ్వర్, గీత, శిరీష, మండల వైద్యాధికారి నిఖిల తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు దేహదారుఢ్యానికి దోహదం



వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న నాయకులు

బీఆర్‌ఎస్ నాయకుడు మహేందర్‌రెడ్డి

మొయినాబాద్‌రూరల్: క్రీడలు దేహదారుఢ్యానికి ఎంతో దోహదపడతాయని మండల బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాహుఫ్‌లు అన్నారు. మండల పరిధిలోని చిన్నమంగళారం గ్రామంలో జాతీయస్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను బీఆర్‌ఎస్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు ఆంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో ఆయా జిల్లాల నుంచి 50 టీంలు పాల్గొన్నాయి. వాలీబాల్ క్రీడలను శనివారం చిన్నమంగళారం జిల్లా పరిషత్ పాఠశాలలో మండల బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాహుఫ్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడలు శరీర దారుఢ్యానికి ఎంతో దోహదపడతాయని సూచించారు. ఈ క్రీడలు రెండు రోజుల పాటు కొనసాగుతాయని నిర్వాహకులు, బీఆర్‌ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు ఆంజనేయులు తెలిపారు. క్రీడలు సజావుగా సాగేందుకు అందరు సహకరించాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో గోపాల్‌రెడ్డి, సర్పంచ్ సుకన్య , వాసుదేవ్, నర్సింగ్‌రావు, శ్రీనివాస్, భిక్షపతిగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.